## ప్రసంగము 1

# విభజన తలెత్తినప్పుడు

## (1 కొరింథీయులకు 1:10-12)

పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలో వెంటనే సంఘములోని విభాగములను గూర్చి పేర్కొన్నాడు (1:10–12). ఖచ్చితముగా, ఈ సమస్య సంఘములోని యితర సమస్యలకు కారణమైనందున పౌలు మొదట ఈ సమస్యను గూర్చి మాట్లాడాడు.

### విభజనవలన కలుగు శాపము

ప్రారంభ శతాబ్దమునుండి నేటి కాలమువరకును విభజన అనేది సంఘమును బహుగా శపించినది. చివరకు సంఘము స్థాపించబడకముందు, ప్రభువైన యేసు క్రీస్తువారి భూసంబంధమైన పరిచర్య సమయంలో, యేసు యొక్క శిష్యులు దేవుని రాజ్యములో ఎవరు గొప్పవారు అనేదానిని గూర్చి ఒకరిలో ఒకరు తర్కించిరి (మత్తయి 20:20–28). యేసు, ఈ విభజన అను సమస్యను ముందుగానే పసిగట్టి, ఆయనయందు విశ్వాసముంచినవారు ఒక్కటై ఉండునట్లుగా గెత్సేమనే తోటలో వారి ఒక్కొకరి కొరకు ప్రార్థించాడు (యోహాను 17:20, 21).

పెంతెకొస్తు దినమున సంఘము ప్రారంభమైన తరువాత (అపొస్తలుల కార్యములు 2), యేసు యొక్క శిష్యుల మధ్య కక్షలు అనేవి మరింత స్పష్టముగా కనిపించినవి. యెరూషలేములోని సంఘములో మొట్టమొదట స్పష్టముగా కనిపించిన సమస్యలో యూదులకును మరియు హెల్లెనియులకు మధ్య భిన్నాభిప్రాయములు తలెత్తెను (అపొస్తలుల కార్యములు 6). అపొస్తలుల కార్యముల యొక్క చివరి పందొమ్మిది అధ్యాయాలు ఎలా యూదులైన క్రైస్తవులు, మరియు క్రైస్తవులైన అన్యుజనులు ఒక్కటిగా ఉండాలి అనేదానికి సంబంధించినవి.

ఎక్కడెక్కడైతే సంఘము విస్తరించిందో అక్కడ అన్ని చోట్ల కూడా సంఘములో కక్షలు అనేది వ్యాపించింది. చాలా స్పష్టముగా చూసినట్టయితే రోమాలో ఉన్న సంఘములో యూదుల మధ్యను మరియు అన్యజనుల మధ్యను బేధాభిప్రాయములు తలెత్తినది, అది ప్రత్యేకముగా మాంసము తినుటను గూర్చి (రోమీయులకు 14).[1] ఫిలిప్పిలో ఉన్న సంఘము మంచి సంఘము, వారు విడిపోయి వేరుగా ఉండకుండునట్లు పౌలు వారిని హెచ్చరించవలసిన అవసరము ఏర్పడెను. వారు “ఏకాభిప్రాయము” గలవారిగా ఉండాలని పౌలు వారికి చెప్పాడు. మరియు “యువొదియను, సుంటుకేను” ఏక మనస్సు గలవారిగా ఉండవలెనని బ్రతిమలాడెను (ఫిలిప్పీయులకు 2:2; 4:2). పౌలు గలతీయులకు వ్రాసినప్పుడు శరీర క్రియలను గూర్చి అలాగే “విగ్రహారాధన,” “అభిచారము,” “ద్వేషములు,” “కలహము,” “మత్సరములు,” “క్రోధములు,” “కక్షలు,” “భేదములు,” “విమతములు,” “అసూయలు,” “మత్తతలు” అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వాటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువాడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను” (గలతీయులకు 5:20, 21).

కక్షలు అనేవి కేవలము మొదటి శతాబ్దానికే పరిమితము కాలేదు, చరిత్రలో తమను తాము క్రైస్తవులని పిలుచుకొనువారు కలహములచే మరియు కక్షలచే విభజించబడుచునే ఉండిరి, మరియు నేటివరకు విశ్వాసులు విభేదించి విడిపోతూనే ఉన్నారు.

క్రైస్తవులు ఎక్కువగా, ప్రోటెస్టెంట్ మరియు కథోలిక్ అనే రెండు ప్రధాన వర్గాలుగా విడదీయబడిరి. మరియు వాటిలో ఒక్కొక్కటి ఉప వర్గాలుగాను మరియు తెగలుగాను విడి పోయిరి. అక్షరార్ధముగా చూసినట్లైయితే వందలకొలది ప్రొటిస్టెంట్‌లు మరియు నాన్ కథోలిక్ మతశాఖలవారు, మరియు ఏ మత శాఖకు చెందని వేలకొలది స్వతంత్ర సంఘాలు కూడ కలవు.

దీనికి అదనముగా, స్థానిక సంఘాలు అనగా – కొరింథీలో సంఘమువంటివి – ఒకరి భావాలు ఒకరు గాయపరచుకొనుట వలన సభ్యులు సంఘాన్ని విడిచిపెట్టుటద్వారా, మరియు సంఘమును రెండు వర్గాలుగా విభజించాలి అని సంఘస్తులు కోరుకొనుట ద్వారా సంభవించిన విభేదాలను, కలహాలను కక్షలను అనుభవిస్తూనే ఉన్నారు.

క్రీస్తునందు విశ్వసించినవారి మధ్య కక్షలు అనేవి మంచి స్థితికాదు కాని, క్రీస్తు పై శాపమువంటిది. ఎందుకు? ఎందుకనగా, అది దేవుని సంకల్పానికి వ్యతిరేకమైనది. నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని యేసు వారికొరకు ప్రార్థించెను (యోహాను 17:21), మరియు క్రైస్తవులు ఏక తాత్పర్యము కలిగి ఉండవలెనని పౌలు వారిని ప్రోత్సహించాడు (1 కొరింథీయులకు 1:10). సంఘము కొరకు దేవుని యొక్క ప్రణాళిక తమ వైఖరిలో ఏకమైయుండుట, క్రీస్తు బోధలో మరియు వారి క్రియలలో ఒక్కటై యుండియున్నది (ఎఫెసీయులకు 4:1–16) కలహములు, కక్షలు అనేవి లోకములో అవిశ్వాసమునకు దారితీయును అని యేసు సూచించాడు. "లోకము నమ్మునట్లు ..." (యోహాను 17:21) వారు ఏకమైయుండవలెనని ఆయన ప్రార్థించాడు. ఐక్యతలేకుండుటయనేది ప్రజలను నశింపజేయును.

## విభజనకు కారణము

విభజన అనేది శాపమైయుండగా, మనము ఎందుకు వాటిని అనుమతించుచున్నాము అనేది ఆశ్చర్యకరమైనదైయుండవచ్చు. సంఘములో ఉన్నవారు ఎందుకు విడిపోవుదురు. ఈ ప్రశ్న సులువు, మరియు మేలైన జవాబు ఏమనగా, "వారు మానవులు!" అనగా, మనుష్యులు ఒకరికొకరు విడిపోవుదురు ఎందుకనగా వారు మానవులు మరియు తొట్రిల్లువారు మరియు పాపము చేయుటకు వాలిపోవుదురు.

వాస్తవానికి, మానవ జాతీ చరిత్రయనేది విభేదాల కక్షల కథ. కయీను హేబెలును చంపి తన కుటుంబమునుండి విడిపోయాడు. యాకోబు మరియు ఏశావు విడి పోయిరి. యోసేపుని సహోదరులు అతనిని బానిసత్వానికి అమ్మివేసిరి. ఐగుప్తు దేశస్తులు ఇశ్రాయేలీయులను బానిసలుగా చేసుకొనిరి. నిర్గమకాండము 32లో వివరించిన గొప్ప విశ్వాస భ్రష్టత్వములో అనేక ఇశ్రాయేలీయులు బంగారు దూడను పూజించిరి; కానీ వారిలో కొందరు లేవీయులు – విశ్వాస భ్రష్టత్వమునకు కారకులైన నాయకులను శిక్షించమని కోరారు. దావీదు కాలములో అబ్షాలోము తన తండ్రియొద్దనుండి రాజ్యమును తీసుకొనుటకు ప్రయత్నించి అనేకమంది ప్రజలను తనవైపుకు గెలుచుకున్నాడు. సొలొమోను మరణము తరువాత, ఐక్య రాజ్యము

రెండు రాజ్యములుగా విభజింపబడ్డాయి. పాత నింబంధన గ్రంథములోని దేవుని ప్రజల యొక్క చరిత్రలో అంతరంగ కలహాలు, అశాంతి మరియు విభజనలతో నిండియుంది.

దేశాల చరిత్రలు, వ్యక్తిగత చరిత్రలు ప్రజలు విడిపోవుటకే సముఖత చూపుదురు అనే ముగింపునకు బలమును చేకూర్చుచున్నాయి. దేశాలు మరొక దేశాలపై యుద్ధమును చేయుచున్నాయి; వేరు వేరు మతాలవారు వారియొక్క ఉపవర్గాలు, జాతులవారు, తెగలు శాంతి సమాధానముల మధ్య కలసి నివసించుటకు తిరస్కరించుచున్నాయి. రాజకీయ పార్టీలు కొన్నిసార్లు మాటలు మరియు భౌతిక సంబంధమైన గొడవలలో చిక్కుకొనుచున్నాయి; స్థానిక విషయాలపై సమాజాలు విడిపోవుచున్నాయి, మరియు ఒకే వ్యాపారము చేసే ప్రజలు ముఠాకలహాలను కట్టుతున్నారు. కేవలము సంఘాలు మాత్రమే కలహములతో విడిపోవుట అనే సమస్యతో విడిపోవుచున్న వర్గాలు కాదు.

ఎందుకు ప్రజలకు విడిపోయే అభిప్రాయములు కలవు? ఎంత కాలమైతే పగ, ఈర్ష్య, స్వార్థము, నిర్లక్షము, గర్వము, అసూయ, కలహములు మొదలగునవి లోకములో ఉంటాయో ప్రజల సహవాసము సంబంధాలు కలహములచే శపించబడుచునే ఉంటాయి. *సంఘములో కలహములు తలెత్తినప్పుడు, ప్రజలు లోకములోని వారివలే అతిగా వ్యవహరించుదురు!* కొరింథీలో ఉన్న సహోదరులు వారి యొక్క ప్రాపంచిక వ్యవహారశైలిని (పిల్లలవలే వ్యవహరించటము; 1 కొరింథీయులకు 3:1–3 చూడుము) విడిచిపెట్టి “దైవ స్వభావమును” ధరించవలెను (2 పేతురు 1:4).

**విభజనకు విరుగుడు**

1 కొరింథీయులకు పత్రిక యొక్క ఎక్కువ భాగము, సంఘము యొక్క కలహములు విభేదాలు తొలగించడానికి వ్రాయబడింది. ఈ సమస్య పరిష్కరించబడుటకు ఏమి చేయవలెను?

*మొదట, క్రీస్తును మాత్రమే అనుసరించండి, మనుష్యులను కాదు.* కొరింథీలో ఉన్న సమస్య ఏమిటంటే అక్కడున్న క్రైస్తవులు మనుష్యలను అనుసరించుచున్నారు (1:12). నేడు ప్రజలు మనుష్యులను వెంబడించుచున్నారు గనుక అనేక సంఘాలు విభజింపబడియు న్నాయి.

*రెండవదిగా, క్రీస్తు యొక్క సువార్త మరియు ఆయన సిలువవేయబడ్డాడని ప్రకటించండి. అదే* పౌలు కొరింథీలో సంఘములో చేసినది (2:1–4). దేవుని యొక్క జ్ఞానమును అంగీకరించుటయంటే ఆయన మాటను అనగా దైవావేశమువలన కలిగిన వాక్యమును అంగీకరించి అనుసరించుటయే (2:12, 13).

*మూడవదిగా, ఎదగవలెను!* (3:1–4 చూడుము.) మనుష్యులను అనుసరిస్తున్నాము కాబట్టి దానినిబట్టి మనము విడిపోయినప్పుడు, మనము ఆత్మీయ శిష్యులవలెవ్యవహరించుచున్నాము. అటువంటి ఆలోచన విధానమనేది శారీరానుసారమైనది – అనగా లోకములోని ప్రజలవంటిది.

*నాల్గవది, మన వివాధాలు మనమధ్యనే ఉండనివ్వండి.* కొరింథీలో ఒక సమస్య ఏమనగా సహోదరులు ఒకరి మీద ఒకరు న్యాయస్థానమునకు ఎక్కుచున్నారు (6:1–8). అలాచేయుటకు బదులు వారు వారి మధ్య గల వివాధమును పరిష్కరించమని సంఘములోని తెలివైనవారిని,

“బుద్ధివంతులైనవారిని” అడగవలెనని పౌలు చెప్పాడు (6:5). సహోదరునికి విరోధముగా న్యాయస్థానముకు వెళ్ళుటకంటే అన్యాయమును సహించుటమేలని ఆయన చెప్పాడు (6:7). ఆవిధముగా మనము మనమధ్యగల వివాదాలను సమస్యలను పరిష్కరించుకొనవలసిన వారమైయున్నాము. అనగా మనము మన నాయకులపై విశ్వాసమును ఉంచవలెను, మన సహోదులను ప్రేమించవలెను, మరియు మనము మన సొంత హక్కులకు మరియు అవకాశాలకు మరియు భౌతికమైనవాటికి ఇచ్చే విలువకంటే క్రీస్తు నామమునకు మరియు సంఘమునకు ఎక్కువ విలువను ఇవ్వవలెను.

*అయిదవది, క్రైస్తవ స్వేచ్ఛను దురుపయోగం చేయకండి.* 8 నుండి 10 అధ్యాయాలలో పౌలు విగ్రహాలకు అర్పించినవాటిని తినుటను గూర్చిన విషయమై దృష్టిని సాదించాడు. విగ్రహాలు అనేవాటిలో ఏమిలేదని, కాబట్టి విగ్రహాలకు అర్పించిన మాంసమును క్రైస్తవులకు ఆహారమని పౌలు చెప్పాడు. ఏది ఏమైనప్పటికి, ప్రతి క్రైస్తవుడు దీనిని గూర్చి ఎరిగినవాడైయుండకపోవచ్చు. తనతోటి క్రైస్తవులు విగ్రహాలకు అర్పించినవాటిని తినుటను కొంతమంది క్రైస్తవులు గమనించినప్పుడు వారు కూడ తినునట్లు ప్రేరేపించబడవచ్చు. అయినా ఒకవేళ వారు తినినప్పుడు వారియొక్క మనస్సాక్షి దెబ్బతినవచ్చు (1 కొరింథీయులకు 8:7-13). మాంసము తిన్న వారినిబట్టి వారు పాపములోనికి నడిపించబడుదురు. ఈ పరిస్థితినుండి మనమేమి నేర్చుకొనవచ్చు? మనము ఏకమనస్సగలవారమైయుండుటకు, కొన్నిసార్లు మనము మన స్వేచ్ఛను లేదా స్వాతంత్ర్యమును కోల్పోవుటకు సిద్ధమనస్సుగలవారమై యుండవలెను. మనము పౌలువంటి వైఖరిని కలిగియుండవలసినవారమై యున్నాము: 8:13వ వచనములో పౌలు, “నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను” అని అన్నాడు.

*ఆరవది, ఇతరులతో కలసి సహవాసము చేయునట్లుగాను మరియు ఆరాధించునట్లుగా ఇతరులను గూర్చి ఆలోచించుము.* 11వ అధ్యాయములో పౌలు ప్రస్తావించిన ఒక సమస్య కొరింథీయుల సహవాస భోజనమునకు సంబంధించినది. అక్కడ కూడిన ప్రతి కుటుంబము వారు తమతో తెచ్చుకొనినదానిని వారికి వారే ప్రత్యేకముగా ఇతరులను గూర్చి ఆలోచించకుండా లేదా వారికొరకు వేచియుండకుండా ముందుగా తినుచుండిరి. ఫలితముగా, కొందరు ఆకలికలగియుండగా మరికొందరు మత్తులైరి (11:21). 14వ అధ్యాయములో పౌలు సంఘములో ఏర్పడిన ప్రత్యేకముగా భాషలను మాట్లాడు వరము వలన ఏర్పడిన సమస్యను గూర్చి మాట్లాడాడు. ఆయన అన్యభాషలను మాట్లాడు మరియు ప్రవచన ఆత్మీయ వరములను ఉపయోగించుటను గూర్చి కొన్ని సూచనలు ఇచ్చాడు. వాటివలన సంఘములోని ప్రతివారు ప్రోత్సహించబడి; హెచ్చరించబడాలని లేదా సంఘములో బలముగా కట్ట బడాలని ప్రత్యేకపరచి తెలియజేసాడు. 14:40 వచనములో సమస్తము క్రమముగాను మరియు మర్యాదగాను జరగాలని తెలియజేస్తు ముగించాడు. మనము కలసి సంఘముగా కూడుకొనునప్పుడు ఖచ్చితముగా ఇతరులను గూర్చి తప్పక ఆలోచించవలెను.

*ఏడవదిగా, ఒకరియెడల ఒకరు అసూయ పడక లేదా సహోదరులను తక్కువ చూపు చూడక దేవుడిచ్చిన వరములను ఉపయోగించుము.* 12వ అధ్యాయం ప్రకారం కొరింథీలో ఉన్న క్రైస్తవులు దేవుడు వారికిచ్చిన ఆత్మీయ వరములను గూర్చి ఆర్భాటముచేయుచు కొందరు ఇతరులు కలిగియున్న వరములను గూర్చి అసూయ పడుచు యితరులు కలిగిన వరములు

బలహీనమైనవని ఎంచి వారిపై పెత్తనము చేయుచుండిరి. కృపావరములు అన్నియు ప్రయోజనకరమైనవియు మరియు అవసరమైయున్నవని పౌలు జ్ఞాపకము చేశాడు. నేడు ఐక్యత కలిగియుండుటకు, సంఘ సభ్యులు తాము కలిగియున్న తలాంతుల విషయంలో పిర్యాదు చేయక లేదా అసూయ పడక వాటిని దేవుని మహిమార్థమును మరియు సంఘము యొక్క ప్రయోజనము కొరకు ఉపయోగించవలెను.

*ఎనిమిదవది, ప్రేమను నొక్కి చెప్పుడి.* ఆత్మ సంబంధమైన వరములను గూర్చిన చర్చను ఆపి ప్రేమ అనే గొప్ప గుణలక్షణమును గూర్చి పౌలు ప్రవేశపెట్టాడు (13వ అధ్యాయం). కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికలోని సమస్యలన్నింటికి బహుశ ప్రేమయనేదే పరిష్కారము అయియుండవచ్చు.

*తొమ్మిదవది, సువార్తకు అవసరమైన సిద్ధాంతాలను చేపట్టుడి.* 15వ అధ్యాయములో పౌలు పునరుత్థానమును గూర్చిన బోధను వ్రాసాడు. ఎందుకనగా ఆ సంఘములో కొందరు మృతుల పునరుత్థానమును తిరస్కరించిరి. సువార్త యొక్క ప్రముఖ అంశాలలో కొరింథీయులు నిలకడగా ఉండవలసిన వారైయున్నారు. అదేవిధముగా, దేవుని వాక్యము యొక్క ప్రాముఖ్యమైన బోధలను ఐక్యత కలిగియుండుటకై త్యాగము చేయరాదు.

*పదవది, ఇతరులకు సహకరించుటలో కలసిమెలసి యుండుడి.* 16వ అధ్యాయములో వారు ఏవిధముగా యెరుషలేములో ఉన్న పేదలైన పరిశుద్ధులకు సహాయము చేయుటకు, తమ కానుకల విషయంలో సిద్ధపడవలసిన వారైయున్నారో పౌలు వారికి చెప్పాడు. వారములో మొదటి దినమున వారు చందాను పోగుచేస్తు తద్వారా పౌలు వచ్చినప్పుడు ప్రత్యేకముగా చందా పోగుచేయవలసిన అవసరము లేకుండా ముందుగానే చందాను ఏర్పాటు చేయవలసినవారైయున్నారు (16:1, 2). మనము మన స్థానిక సంఘములో ఏకమైయుండుట గూర్చియే కాదు కాని దూరప్రాంతములో మరియు సమీప ప్రాంతములలో ఉన్న స్థానిక సంఘములతో కూడ ఐక్యత కలిగియుండాలని ఈ వాక్య భాగము సూచించుచున్నది.

## ముగింపు

1 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో కనుగొనబడిన కలహాలు విభేదాలకు పౌలు యొక్క పరిష్కారములను మనము ఎట్లు సంగ్రహించగలము? పునఃస్థాపన ఉద్యమ సమయంలో తరుచూ ఉపయోగించబడిన ఆదర్శ వాక్యమును మనము తూచాతప్పక ఉపయోగించాలనుకుంటాను. అది ఏమనగా:

> ప్రాముఖ్యమైన విషయాలలో ఐక్యతను కలిగియుండాలి.
> అనుకూల విషయాలలో స్వేచ్ఛను కలిగియుండాలి.
> అన్నింటిలో ప్రేమను కలిగియుండాలి.

ఆదర్శ వాక్యములోని మొదటి ప్రతిపాధనను పాటించుటలో, పౌలు క్రైస్తవ విశ్వాసము యొక్క కొన్ని రాజీపడలేని మూల విషయాలను సూచించాడు. కొరింథీయులు అదే సూత్రాలను విశ్వసించాలి మరియు బోధించాలని పౌలు కోరుకున్నాడు (1:10). “క్రీస్తు, ఆయన సిలువ వేయబడుటను” (2:2) ప్రకటించుట యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పాడు. కొరింథీలో ఉన్న కొంతమంది మృతుల పునరుత్థానమును అంగీకరింపకయుండిరి,

ఆయన బోధయొక్క సత్య సంపూర్ణతను నొక్కిచెప్పెను (15 అధ్యాయం). అయిననూ, ఒకరిలో ఐక్యత పొందుటకు మనము సత్యమును ఎన్నడును త్యాగం చేయరాదు. మనము సత్యము కొరకై నిలుచుటకు స్థిరముగా నిర్ణయించుకొనినట్లైయితే, సత్యము అంగీకరించడానికి ఇష్టపడనివారు మనలను విడిచివెళ్ళుటకు నిశ్చయించుకొనినట్లైయితే, అప్పుడు మనము భారమైన హృదయములతో వారిని వెళ్ళనివ్వవలెను. “పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించిన” బోధకొరకు అవసరమైన సిద్ధాంతాలతో ఏకీభవించుటతో ఐక్యత ప్రారంభమగును (యూదా 3; చూడుము ఎఫెసీయులకు 4:4–6).

పౌలు కూడ ఆదర్శ వాక్యములోని రెండవ ప్రతిపాదనను వివరించబడిన వ్యవహార శైలిలోని స్వేచ్ఛను గూర్చి సూచించాడు. మొదటి శతాబ్దపు క్రైస్తవులు కావలయును అనుకుంటే విగ్రహాలకు అర్పించినదానిని తినుటకు పూర్తి స్వేచ్ఛను కలిగినవారై యున్నారు. నేడు, దేవుడు మన విశ్వాసానికి, మరియు ఆచరణలకు సంబంధించి, ప్రతి వివరణ చట్ట బద్ధము చేయలేదు అనే విషయాన్ని ఎన్నడును మరవ వద్దు. మనకు అనుకూలమైనది చేయవచ్చునా అనేది సరియనిపించినప్పుడు, ఆ ప్రదేశాన్నిబట్టి మనము మనకు నచ్చినది చేయుటకు స్వేచ్ఛను కలిగియుంటాము, లేదా మనము ఏ సంఘముతో కలిసి పని చేయుచున్నామో ఆ సంఘము అలా చేయును. ఈ పరిధిలో మనము ఒకరికొకరము తమకు నచ్చినట్లు చేయుటకు కలిగియున్న స్వేచ్ఛ లేదా స్వాతంత్ర్యమును వినియోగించుకొనుటకు అనుమతించవలెను.

ఈ ఆదర్శ వాక్యములోని మూడవ ప్రతిపాదనను వ్రాయుటకు పౌలు సహకరించినందుకు పౌలుకు అభినందనలు తెలుపవలెను: “అన్నింటియందు ప్రేమకలిగియుండుడి.” మరి దేనికంటెను ప్రేమ అనేది అత్యంత ప్రాముఖ్యమైనదని పౌలు నొక్కి చెప్పాడు (13 అధ్యాయం).

మనము ఏకమైయుండాలనుకుంటే, పౌలు యొక్క సూచనలను అనుసరించవలెను. మొదటిగా, క్రైస్తవ విశ్వాసము యొక్క గొప్ప సత్యములపై ఒక్కటైయుండవలెను, మరియు దేవుని వాక్యములో బోధించబడిన విశ్వాసపు ప్రాముఖ్యమైన సిద్ధాంతములు, బోధలపైన కలసి స్థిరముగా నిలువవలెను. రెండవదిగా, మనము శ్రేష్ఠమని ఎంచువాటి విషయములలో ఎక్కడైతే బైబిల్ మనకు ప్రత్యేక ఆంక్షలను బోధించలేదో వాటిలో మనము మేలని అనుకున్నది చేయుటకు ఒకడు కలిగియున్న స్వేచ్ఛను వినియోగించుకొనుటకు అనుమతించవలెను. మూడవదిగా, ప్రతి విషయములో మనము కలిగియున్న ప్రేమను మరియొకరియెడల విస్తరింపచేయాలి! మనము ఈ మూడు సూత్రాలను స్వీకరించ కలిగినట్లైయితే, పౌలు “మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను మీరు సన్నద్ధులైయుండవలెననియు” అని బోధించుచున్న ప్రకారము మనమును ఉండవచ్చును (1:10).

---

సూచన

[1]యూదులకును మరియు అన్యజనులకు మధ్యగల సంబంధమును గూర్చిన ప్రాముఖ్యతను పత్రికలో చూడవచ్చు.